# మెదక్ గులాబీ కంచు కోట

## : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి

- మెదక్ ఎంపీ స్థానం బి ఆర్ ఎస్ దే.
- కెసిఆర్, హరీష్ రావు చేసిన అభివృద్ధి పనులే పార్టీని గెలిపిస్తాయి.
- అమలుకు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారు..
- ఏకకాల రుణమాఫీ చేస్తాం, రైతు బీమా 15 వేలకు పెంచుతాం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ వాటిని మరచింది.
- క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలు నమ్మిన రైతులే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారు.
- అధికారిగా... మెదక్ జిల్లా పై ప్రజల తో అనుబంధం ఉన్న వ్యక్తి... ప్రజలతో మమైకమైన వ్యక్తి వెంకట్రామ రెడ్డి.
- వెంకట్రామ రెడ్డి ని ప్రకటించిన కెసిఆర్ కు హరీష్ రావు కు కృతజ్ఞతలు.
- మెదక్ లోక్ సభ బీ అర్ ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డిని ప్రకటించడంతో పార్టీ గెలుపు ఖాయం అయిపోయింది.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మెదక్ లోక్ సభ బీ అర్ ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డిని ప్రకటించడంతో పార్టీ గెలుపు ఖాయం అయిపోయిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.గతంలో సిద్దిపేట జిల్లాకు కలెక్టర్ గా పనిచేసి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వెంకట్రామిరెడ్డికి ప్రజల మద్దతు అన్నివేళలా ఉంటుందని ఆయన తెలిపారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మెర్గు మహేష్, ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు.మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా పి వెంకట్రామిరెడ్డి పేరును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.మెదక్ పార్లమెంటు స్థానానికి పోటీ చేసే ఇతర పార్టీలకు కనీసం ఓటు అడిగే అర్హత కూడా లేదన్నారు.పదవుల కోసం పాకులాడిన చరిత్ర బిజెపి అభ్యర్థి అయితే ప్రగతి కోసం కష్టపడ్డ చరిత్ర వెంకటరామిరెడ్డిదని కొనియాడారు.గతంలో కూడా టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి మెదక్ లో గెలిచి జెండా పాతింది టిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని..... ఒకసారి కాంగ్రెస్ గెలిచినప్పటికీ అప్పుడు పొత్తులో భాగంగానే గెలిచిందని గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల కృషితో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందు వరసలో నిలిచిందన్నారు.వారు పూర్తిచేసిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులే బిఆర్ఎస్ పార్టీని మెదక్ పార్లమెంటు స్థానంలో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.మెదక్ పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీని గెలిపిస్తామన్నారు.ఈ మీడియా సమావేశంలో నాయకులు ఎల్లారెడ్డి, యాదగిరి, రజనీకాంత్ రెడ్డి, శ్యామ్, శ్రావణ్, రవితేజ పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలలి

## : అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; వాక్ టు ద పోలింగ్ స్టేషన్ స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మెదక్ స్వీప్ ద్వారా ఓటరు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం జిల్లావ్యాప్తంగా పెంచడం లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ గారి ఆదేశాల మేరకు నేడు స్వీప్ అధ్వర్యంలో వాక్ టు ద పోలింగ్ స్టేషన్ స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మెదక్ నందు స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ - ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏర్పాటు చేశామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు,మహిళలు అందరు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్పారు. కుటుంబ సభ్యులతో పాటు ఇరుగు పొరుగు వారందరూ తప్పకుండా ఓటు హక్కు వినియోగించు కునేల చైతన్య పరచాలని తెలియ చేశారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో 100 శాతం పోలింగ్ సాధించాలన్నారు 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా ఫారం -6 నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారికి అందజేయాలన్నారు.ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, పిడి మెప్మా ఇందిరా ,బూత్ స్థాయి అధికారులు ఆర్పీలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# వర్తక సంఘం వారిని కలిసిన మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యాపార కేంద్రంలో ఉన్నటువంటి వర్తక సంఘం వారిని, హమాలీలను కలిసి మరోసారి ప్రధానమంత్రి మోదీ గారికి అవకాశం ఇవ్వాలని వారిని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భాన్ని ఉద్దేశించి బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులి మామిడి రాజు మాట్లాడుతూ నరేంద్ర మోదీ గారు మనకు ఇప్పటివరకు చేసిన అభివృద్ధి గురించి వారికి వివరించారు. మోదీ గారు మన భారతదేశాన్ని విశ్వ గురువుగా చూడాలన్నదే ఆయన లక్ష్యమని కావున దయచేసి మోదీ గారి కమలం పువ్వు గుర్తుపై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా వారిని కోరడం జరిగింది. ఎందుకంటే మన దేశం ఆర్థిక రంగంలో 11వ స్థానం నుంచి ఐదో స్థానానికి వచ్చేలా మోదీ చేశాడని మరొకసారి అవకాశం ఇస్తే దీనిని మూడో స్థానానికి తీసుకొస్తారని, కొన్ని సంవత్సరాల నుండి సాధ్యం కానీ పనులను కూడా మన మోదీ చేశాడని, హిందువుల కళ అయినటువంటి రామ మందిర నిర్మాణం చేపట్టాడని, ముస్లింలకు సంబంధించిన త్రిబుల్ తలాక్ విధానాన్ని రద్దు చేశాడని , ఆర్టికల్ 370ని కూడా తొలగించాడని , చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాడని, మన తెలంగాణలో వందే భారత్ రైళ్లు వేయించాడని, సంగారెడ్డి నుండి నాందేడ్ వరకు జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేశారని, ఇంకా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కొత్త రమేష్, తాటికొండ కాశీనాథం, సత్యనారాయణ, నిజాం పురం అశోక్ , టి రాజయ్య , సిద్దయ్య, గొల్లపల్లి అంజిరెడ్డి, ప్రమోద్, లక్ష్మణ్, కొత్త వేణు, గుద్దేటి విశ్వం, మాలె శ్రీనివాస్, బా శెట్టి శ్రీనివాస్, నరేష్, సోమ జగదీశ్వర్, బిజెపి నాయకులు కోవూరి సంగమేశ్వర్, చిన్న పటేల్, ఓదెల మాణిక్ రావు, పోల వెంకటేశం, శ్రీకాంత్ చారి, కృష్ణ, శ్రీశైలం యాదవ్, జి.శివలింగం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేటకు సమీపంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పోచారం నర్సిములు కుమారుని విందు కార్యక్రమంలో మరియు సంగారెడ్డి చౌరస్తా లోని గార్డెన్స్ లో నిర్వహించిన నిశ్చితార్థ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోవూరి సంగన్న, కోవూరి విజయ్, ఓదెల మాణిక్ రావ్, పోల వెంకటేశం, శ్రీశైలం, కృష్ణ, శ్రీకాంత్, సారా కృష్ణ, శివలింగం, సుధాకర్,తిర్మల్, నర్సిములు, గారెల తుల్జారాం, రాములు, సాయి పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ కుమార్, గుణాకర్, ఆనంద్, హరీష్ కుమార్ , సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామంలో ప్రభుత్వ జడ్పిఉన్నత,ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నీటి ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధి అన్నమేరి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మమతా గౌతమి,శ్రీనివాస్,ఫ్యాక్స్ డైరెక్టర్ సీత భూమయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

